www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth



స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.


ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.



ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక : 09 | పేజీలు : 04 వెల రూ. 2/- | ఆదివారం 08-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 09 | PAGES : 04 PRICE : 2 | SUNDAY, 08 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...

### ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

- నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు

# విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం


## 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు

### చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం



హైదరాబాద్: మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. “ మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణలో ముందుగానే ముదిరిన



- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ములుగు జిల్లాలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం, ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర భారతం నుంచి వీస్తున్న వేడి గాలులే కారణమని వెల్లడి
- మధ్యాహ్నం బయటకు రావొద్దని ప్రజలకు నిపుణుల సూచన

హైదరాబాద్: తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మిగతా..2లో

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు

- 15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపినట్లు చంద్రబాబు వెల్లడి
- గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన
- సభలో లేకుండా పారిపోయిన పార్టీ ప్రతిపక్షం హోదా కోసం డిమాండ్ చేస్తోందని ఎద్దేవా
- ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్న సీఎం




అమరావతి: గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో మిగతా..2లో

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా

- మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి
- ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు

హైదరాబాద్: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ‘ మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల మిగతా..2లో

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం



- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి

అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి మిగతా..2లో

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన ‘కలరిపయట్టు‘ (కలరి) విన్యాసాలను విద్యార్థులతో మిగతా..2లో



## కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఏటీఎంలా మారిందన్న హరీశ్
- ఇక్కడ హామీలను విస్మరించి.. కేరళలో దొంగ ప్రచారం చేసుకుంటున్నారని మండిపాటు
- రాష్ట్రంలో రైతులను మోసం చేశారని విమర్శ

2లో

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ




- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి

## జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

### అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ

- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి
- రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం




అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన ‘ఆర్థిక విధ్వంసం‘ కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. మిగతా..2లో

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది



ఢిల్లీ: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి



ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు “కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి“ అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ మిగతా..2లో

### అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంలో
## వందలాది చిన్నారులు మృతి

ఢిల్లీ: అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దాడుల కారణంగా పశ్చిమాసియాలో వందల సంఖ్యలో చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని యూనిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. గత నెల 28న ప్రారంభమైన యుద్ధం నేటితో ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ యుద్ధంలో అత్యధికంగా ఇరాన్‌లో చిన్నారులు చనిపోయినట్లు తెలిపింది. ఇరాన్‌లో 181 మంది, లెబనాన్‌లో 7గురు, ఇజ్రాయెల్‌లో ముగ్గురు, కువైట్‌లో ఒకరు మృతి చెందినట్లు వెల్లడించింది. యుద్ధాలను పిల్లలు ప్రారంభించరని కానీ వారు కూడా మూల్యం చెల్లించుకుంటున్నారని పిల్లల హక్కులు, ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం పనిచేసే ఈ ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ ఆవేదన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో సైనిక ఉద్రిక్తతలు ఇప్పటికే చిన్నారులపై ఆందోళనకర ప్రభావాన్ని చూపిందని పేర్కొంది. ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త ఆపరేషన్‌లో మొదటి రోజు ఇరాన్‌లోని మినాబ్‌లో ఒక బాలికల పాఠశాలపై దాడి జరగగా, 160 మంది చిన్నారులు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవెల్యూషనరీ గార్డ్ కోర్ తెలిపింది.

## 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగంపై నిషేధం: కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం

కర్ణాటక: కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకున్నది. 16 సంవత్సరాల లోపు పిల్లలు సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధించింది. ఈ మేరకు బడ్జెట్ సమర్పణ సందర్భంగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో ప్రకటించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారిన పడకుండా అడ్డుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌లను ఎక్కువగా ఉపయోగించడం పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మొబైల్ అతి వినియోగం వల్ల కంటిచూపు సమస్యలు, ఊబకాయం, నిద్రలేమి, ఏకాగ్రతలోపం తదితర సమస్యలు వస్తున్నాయి. 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాపై నియంత్రణ అవసరమని నిపుణులు కూడా సూచిస్తున్నారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రభుత్వం 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదిలా ఉండగా, కర్ణాటక అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆయన రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వసారి. రాష్ట్రంలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డు సొంతం చేసుకున్నారు. భారతదేశంలో అత్యధికసార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతల జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు.

## ఇరాన్ విషయం పూర్తయ్యాక క్యూబా సంగతి చూస్తాం: ట్రంప్ హెచ్చరిక

ఢిల్లీ: మొదట ఇరాన్ విషయం తేల్చిన తర్వాత క్యూబాపై దృష్టి సారిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. 2025 మేజర్ లీగ్ సాకర్ ఛాంపియన్స్‌గా నిలిచిన ఇంటర్ మయామి జట్టుకు శ్వేతసౌధంలో ట్రంప్ ఘనంగా ఆతిథ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం ఇరాన్ పని ముగించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇజ్రాయెల్‌తో కలిసి అనుకున్న దానికంటే వేగంగానే తమ దళాలు ఇరాన్‌పై దాడులు కొనసాగిస్తున్నాయని అన్నారు. వరుస దాడుల వల్ల ఇరాన్ సైనిక సామర్థ్యాలు కూడా భారీగా క్షీణించాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇజ్రాయెల్, అమెరికాకు ఉన్నట్లు ఇరాన్‌కు సమర్థవంత వైమానిక దళం లేదని అన్నారు. ఇప్పటికే ఇరాన్ నావికా దళాన్ని నాశనం చేశామని అన్నారు. మూడు రోజుల్లో 24 ఇరాన్ నౌకలను తుడిచి పెట్టడంతో ఇరాన్ అధికారులు కాళ్ల బేరానికి వచ్చారని అన్నారు. అణు ఒప్పందంపై చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నట్లు వారు తమతో చెప్పారని వెల్లడించారు. వారి విజ్ఞప్తిని తోసిపుచ్చామని, ఇప్పటికే ఆలస్యమైందని వారికి స్పష్టం చేసినట్లు ట్రంప్ తెలిపారు. టెహ్రాన్ రాజకీయ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఇరాన్ దౌత్యవేత్తలు తమకు సహకరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తమతో ఒప్పందం కోసం క్యూబా కూడా వేచిచూస్తోందని ట్రంప్ తెలిపారు. కానీ ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఇరాన్ పని ముగిసిన తర్వాత క్యూబా సంగతి చూస్తామని అన్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడే చెప్పలేమని వ్యాఖ్యానించారు. పశ్చిమాసియాలో తమ ఆపరేషన్ ముగిసిన తర్వాత అమెరికా విదేశాంగ విధాన ప్రాధాన్యతలలో పలు మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు.

## బొత్సకు మళ్లీ అస్వస్థత... పరిస్థితి గమనించి సూచన చేసిన పయ్యావుల

అమరావతి: వైసీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. శాసనమండలిలో జరుగుతున్న చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతుండగా అస్వస్థతకు లోనయ్యారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో బొత్స తీవ్రంగా ఇబ్బంది పడటాన్ని గమనించిన మంత్రి పయ్యావుల కేశవ్ వెంటనే స్పందించారు. బొత్స ఇబ్బందిని గుర్తించిన మంత్రి పయ్యావుల.. ప్రసంగాన్ని కాసేపు నిలిపివేసి, కూర్చుని విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ అధికారులు వెంటనే వైద్యులను మండలికి పిలిపించారు. అక్కడికి చేరుకున్న వైద్య బృందం అసెంబ్లీ ఆవరణలోని డిస్పెన్సరీలో బొత్సకు పలు రకాల పరీక్షలు నిర్వహించింది. రక్తపోటు (బీపీ)లో హెచ్చుతగ్గుల కారణంగానే బొత్స అస్వస్థతకు గురయ్యారని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయనకు విశ్రాంతి చాలా అవసరమని వైద్యులు స్పష్టం చేశారు. అస్వస్థత నేపథ్యంలో అసెంబ్లీ వైద్యులు.. బొత్సకు రెగ్యులర్ గా చికిత్స అందించే స్పెషలిస్ట్ డాక్టర్లతోనూ మాట్లాడారు. ప్రస్తుతం బొత్స ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. అయితే ముందస్తు జాగ్రత్తగా, మెరుగైన వైద్య చికిత్స కోసం బొత్సను హైదరాబాద్ కు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇటీవలే బొత్స అనారోగ్య సమస్యలతో హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు
### కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

### నేడు ఢిల్లీలో 110 దేశాల
## ప్రతినిధులతో సదస్సు...
### ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

అమరావతి: ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తిని మరోసారి చాటేందుకు, రాష్ట్రంలో అమలు చేస్తున్న వినూత్న పాలనా విధానాలను అంతర్జాతీయ సమాజానికి వివరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధమయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జరగనున్న అత్యంత ప్రతిష్టాత్మక 'రైసినా డైలాగ్ 2026' సదస్సుకు ఆయన శనివారం హాజరుకానున్నారు. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ, అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ సదస్సులో సీఎం పాల్గొని, 'సాంకేతికత - సుపరిపాలన', భవిష్యత్ సవాళ్లు అనే అంశాలపై కీలక ఉపన్యాసం చేయనున్నారు.

ప్రపంచం దృష్టిని ఆకర్షించే వేదిక

ప్రపంచ రాజకీయాలు, అంతర్జాతీయంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థపై చర్చించేందుకు అత్యున్నత వేదికగా 'రైసినా డైలాగ్'కు గొప్ప పేరుంది. 2016 నుంచి ఏటా నిర్వహిస్తున్న ఈ సదస్సు.. అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన 'మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్' తరహాలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈసారి జరుగుతున్న 11వ ఎడిషన్ సదస్సులో దాదాపు 110 దేశాలకు చెందిన 2,700 మంది ప్రతినిధులు పాల్గొంటుండటం విశేషం. వివిధ దేశాల అధినేతలు, మంత్రులు, అత్యున్నత సైనిక అధికారులు, విధానకర్తలు, మేధావులు ఒకే వేదికపై గ్లోబల్ వ్యూహాలను చర్చించనున్నారు. ఈ ఏడాది ఈ సదస్సును సంస్కార, అన్వేషణ, సమన్వయం, పురోగతి అనే ఆసక్తికరమైన థీమ్‌తో నిర్వహిస్తున్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ ఈ సదస్సులో ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.

సీఎం పర్యటన వివరాలు

ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు రేపు (మార్చి 7) ఉదయం 10.50 గంటలకు విజయవాడ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్ వేదికగా జరిగే 'రైసినా డైలాగ్ 2026' సెషన్‌లో పాల్గొంటారు. సదస్సు ముగిసిన అనంతరం ఆయన తిరిగి అమరావతికి పయనమవుతారు.

ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ప్రసంగం

దేశంలోనే అభివృద్ధి పథాన నడుస్తున్న రాష్ట్రంగా ఏపీలో అమలు చేస్తున్న సుపరిపాలన, డిజిటల్ విప్లవం గురించి ముఖ్యమంత్రి తన ప్రసంగంలో సవివరంగా చెప్పనున్నారు. ప్రధానంగా రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా ఆధారిత నిర్ణయాల ద్వారా సామాన్య ప్రజలకు పౌరసేవలను ఎంత వేగంగా, పారదర్శకంగా అందిస్తున్నారో వివరించనున్నారు. పాలనకు సాంకేతికతను జోడించి ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, సంపద సృష్టి, 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' వంటి అంశాలపై తన సుదీర్ఘ అనుభవాలను అంతర్జాతీయ ప్రతినిధులతో పంచుకోనున్నారు. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ ఆవిష్కరణల కేంద్రంగా, అడ్వాన్స్‌డ్ మాన్యుఫాక్చరింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న దార్శనిక నిర్ణయాలను ప్రపంచ దేశాల ముందు ఉంచనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎకోసిస్టమ్, భారీ డేటా సెంటర్లు, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ, నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ కారిడార్ల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించనున్నారు. పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని మార్చేందుకు చేస్తున్న కృషిని, భవిష్యత్ ప్రణాళికలను ఈ వేదిక ద్వారా ప్రపంచానికి తెలియజేయనున్నారు.

### ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు
## సోషల్ మీడియా నిషేధం

మొదటి పేజీ తరువాయి

రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. ఇక 13 నుంచి 16 ఏళ్ల వయసున్న పిల్లల విషయంలో ఎటువంటి ఆంక్షలు విధించాలనే దానిపై ప్రభుత్వం చర్చిస్తోందని చంద్రబాబు తెలిపారు. దీనిపై అందరితో చర్చించి, ఏకాభిప్రాయం కుదిరిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. యాదృచ్ఛికంగా, కర్ణాటకలోనూ 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియాను నిషేధిస్తున్నట్లు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఇదే రోజు ప్రకటించడం గమనార్హం. పాఠశాల విద్యార్థులను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేలా చట్టం తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని గత నెలలో హోంమంత్రి వంగలపూడి అనిత అసెంబ్లీకి తెలిపారు. దీనిపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే రెండుసార్లు భేటీ అయ్యి, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను పరిశీలించింది. సోషల్ మీడియా మితిమీరిన వినియోగం వల్ల పిల్లల ఏకాగ్రత దెబ్బతింటోందని, వారి చదువుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఐటీ మంత్రి నారా లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ విధానాలను పరిశీలించేందుకు మెటా, గూగుల్, ఎక్స్ వంటి దిగ్గజ సంస్థలతో చర్చలు జరపనున్నట్లు లోకేష్ గతంలోనే తెలిపారు. మహిళలు, పిల్లలకు సోషల్ మీడియాను సురక్షితమైన వేదికగా మార్చడమే తమ లక్ష్యమన్నారు. మరోవైపు, వయసు ఆధారంగా సోషల్ మీడియా నియంత్రణపై జాతీయ విధానం తేవాలని కోరుతూ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఇటీవల కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్‌కు వినతిపత్రం సమర్పించారు.

### కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి
## ప్రయత్నిస్తున్నాయి

మొదటి పేజీ తరువాయి

అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ శాంతికి తాము కట్టుబడి ఉన్నామని, అయితే ఇరాన్ ప్రజల శక్తిని తక్కువగా అంచనా వేసిన వారికి ఈ మధ్యవర్తిత్వం సరైన సమాధానం కావాలని ఆయన 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. తమ దేశ గౌరవాన్ని, సార్వభౌమత్వాన్ని కాపాడుకునే విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

కొనసాగుతున్న ఇరాన్ ప్రతీకారం

అధ్యక్షుడి ప్రకటన ఒకవైపు ఉండగా.. క్షేత్రస్థాయిలో ఇరాన్ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇజ్రాయెల్ లక్ష్యంగా ఇరాన్ తన అత్యంత శక్తివంతమైన 'ఖొర్రమ్‌షహర్-4' బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిందని తస్నిమ్ వార్తా సంస్థ వెల్లడించింది. "ఆపరేషన్ ట్రూ ప్రామిస్-4"లో భాగంగా 22వ విడత దాడులు మొదలయ్యాయని, ఇవి నేరుగా ఇజ్రాయెల్ భూభాగంపై విరుచుకుపడుతున్నాయని ఇస్లామిక్ రెవల్యూషన్ గార్డ్ కోర్ (ఐఆర్ జీసీ) తెలిపింది. మరోవైపు, లెబనాన్‌లోని సిడాన్ నగరంలో శుక్రవారం మధ్యాహ్నం ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో ఓ నివాస భవనం దెబ్బతిన్నట్లు జిన్హువా వార్తా సంస్థ నివేదించింది.

### విరుచుకుపడుతున్న అమెరికా 'ఎపిక్ ఫ్యూరీ'

మరోవైపు, ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'ని మరింత ఉధృతం చేస్తున్నట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. ఫ్లోరిడాలోని టాంపాలో ఉన్న సెంట్రల్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ నావికాదళాన్ని, క్షిపణి కేంద్రాలను తమ దళాలు సమర్థంగా అడ్డుకున్నాయని తెలిపారు. "మేము ఈ పోరాటానికి సిద్ధంగా ఉన్నాం, విజయం సాధించే దిశగా వెళ్తున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఇరాన్‌కు భారీ నష్టం: అమెరికా ప్రకటన

ఈ ఆపరేషన్ ఆరో రోజుకు చేరుకుందని, ఇరాన్ మిలటరీ సామర్థ్యం గణనీయంగా తగ్గిందని అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ వెల్లడించారు. గత 72 గంటల్లో టెహ్రాన్ పరిసరాల్లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్లు దాడులు చేశాయి. భూగర్భంలో దాచిన క్షిపణి లాంచర్లను ధ్వంసం చేసేందుకు బీ-2 బాంబర్ల ద్వారా 2000 పౌండ్ల బాంబులను జారవిడిచారు. ఇప్పటివరకు 30కి పైగా ఇరాన్ నౌకలను సముద్రంలో ముంచేశారు. ఇందులో రెండో ప్రపంచ యుద్ధ కాలం నాటి ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ పరిమాణంలో ఉన్న ఓ భారీ డ్రోన్ క్యారియర్ షిప్ కూడా ఉందని, అది ప్రస్తుతం మండుతోందని కూపర్ తెలిపారు. అమెరికా దాడుల ఫలితంగా ఇరాన్ నుంచి వచ్చే బాలిస్టిక్ క్షిపణి దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. ఇరాన్ స్పేస్ కమాండ్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా దెబ్బతీశామన్నారు. కేవలం ఇరాన్ దగ్గర ఉన్న ఆయుధాలను ధ్వంసం చేయడమే కాకుండా.. భవిష్యత్తులో వారు తిరిగి కోలుకోలేనంతగా క్షిపణి తయారీ పరిశ్రమను నేలమట్టం చేయడమే తమ తదుపరి లక్ష్యమని అమెరికా స్పష్టం చేసింది.

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...

మొదటి పేజీ తరువాయి

కలిసి ప్రయత్నించి అందరినీ ఆకట్టుకున్నారు. కాలేజీ విద్యార్థులతో రాహుల్ ముచ్చటిస్తుండగా, కలరి విద్యను ప్రయత్నించమని ఒక విద్యార్థి కోరారు. దీనికి రాహుల్ వెంటనే అంగీకరించి, విద్యార్థులతో కలిసి కొన్ని ప్రాథమిక కలరి కదలికలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కలరిపయట్టు ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మార్షల్ ఆర్ట్ అని, ఇది అన్ని యుద్ధ విద్యలకు 'తల్లి' వంటిదని అభివర్ణించారు. కేరళ సంప్రదాయాల్లో అపారమైన బలం, క్రమశిక్షణ, గ్రేస్ ఉన్నాయని ఆయన కొనియాడారు. కలరి అనేది శారీరక దృఢత్వం, ఫ్లెక్సిబిలిటీ, ఆత్మరక్షణల సమాహారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు, మహాత్మా గాంధీ, శ్రీనారాయణ గురు సమావేశమై వందేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది ఉత్సవాల్లో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు, అంతర్జాతీయ సంబంధాలు ఆందోళనకర దిశలో సాగుతున్నాయని విమర్శించారు.

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మార్చి నెలాఖరు నాటికి భారతదేశం మావోయిజం నుంచి పూర్తి విముక్తి పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. గతంలోనే నిర్ణయించుకున్న లక్ష్యం ప్రకారం, దేశాన్ని నక్సలిజం రహితంగా మార్చే ప్రక్రియ తుది దశకు చేరుకుందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఒకప్పుడు మావోయిస్టులు కలలుగన్న 'తిరుపతి నుంచి పశుపతి' వరకు రెడ్ కారిడార్‌ను నిర్మించాలనే కలలను భద్రతా దళాలు పూర్తిగా నాశనం చేశాయని కొనియాడారు. నక్సలిజం పీడను వదిలించడంలో సీఆర్పీఎఫ్, కోబ్రా బెటాలియన్ల అసాధారణ కృషిని అమిత్ షా ప్రశంసించారు. భద్రతా దళాల పటిష్ట వ్యూహాల వల్ల నక్సల్స్ ప్రభావం ఇప్పుడు చాలా తక్కువ ప్రాంతాలకు, అది కూడా కొన్ని మారుమూల ప్రాంతాలకే పరిమితమైందని పేర్కొన్నారు. అభివృద్ధికి అడ్డుపడుతూ, పాఠశాలలు, ఆసుపత్రులను ధ్వంసం చేసే మావోయిస్టుల పట్ల ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన హెచ్చరించారు. ఆయుధాలు పట్టి అమాయకులను పొట్టనబెట్టుకునే వారికి ఆయుధాలతోనే సమాధానం చెబుతామని హోం మంత్రి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మావోయిజం వల్ల దశాబ్దాలుగా వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోందని అమిత్ షా వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ వంటి మారుమూల ప్రాంతాల్లో ఇప్పుడు రోడ్లు, విద్యుత్, మొబైల్ కనెక్టివిటీ వంటి మౌలిక సదుపాయాలు వేగంగా అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు హింసకు నిలయంగా ఉన్న ఆ ప్రాంతాలు ఇప్పుడు అభివృద్ధికి చిహ్నాలుగా మారుతున్నాయని, గిరిజన బిడ్డలకు ఉపాధి, విద్యావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు

అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో ఆయన ప్రసంగిస్తూ.. ప్రత్యర్థి పార్టీ సభకు గైర్హాజరై ప్రజా సమస్యలను గాలికొదిలేసినప్పటికీ, తాము మాత్రం ప్రజల ఆకాంక్షలే అజెండాగా ముందుకు సాగామని తెలిపారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. రాష్ట్ర విభజన కష్టాలకు తోడు, గత పాలకుల విధ్వంస పాలన వల్ల తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడు ఇటుక ఇటుక పేర్చి పునర్నిర్మాణం చేసుకోవాల్సి వస్తోందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పక్షాలన్నీ పూర్తి సఖ్యతతో ఉన్నాయని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని వివరించారు. గత ఎన్నికల్లో కూటమి నిలబెట్టిన అభ్యర్థుల్లో 94 శాతం మందిని ప్రజలు గెలిపించారని, ఇది తమపై జనం పెట్టుకున్న నమ్మకానికి నిదర్శనమని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 3.32 లక్షల కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయం చేస్తున్నామన్నారు. ప్రతిపక్షం తీరుపై సీఎం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తామని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజలు ఓట్లు వేస్తేనే అధికారం లేదా ప్రతిపక్ష హోదా వస్తాయని హితవు పలికారు. బాధ్యత గల పార్టీగా సభకు వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడకుండా తప్పించుకు తిరుగుతున్నారని విమర్శించారు. గడచిన 20 నెలల పాలనలో ఎన్నో కష్టాలను అధిగమించామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేసి సూపర్ హిట్ చేశామని సగర్వంగా ప్రకటించారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు, విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కేంద్ర నిధులను, పథకాలను నిర్వీర్యం చేసిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. 92 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 85 పథకాలు నిధుల మళ్లింపు వల్ల నిర్వీర్యం అయిపోయాయని గణాంకాలతో సహా వివరించారు. ముఖ్యంగా 'జల్ జీవన్ మిషన్' కింద రాష్ట్రానికి రూ. 85 వేల కోట్లు రావాల్సి ఉండగా, గత పాలకులు కేవలం రూ. 25 వేల కోట్లకే ప్రతిపాదనలు పంపి, చివరకు రూ. 2500 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకానికి జీవం పోశామని, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరందించేందుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం
## 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది: పవన్ కల్యాణ్

జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

## కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

కోసం వందల కోట్ల రూపాయిల తెలంగాణ ప్రజాధనాన్ని అడ్వర్టైజ్‌మెంట్ల రూపంలో తగలేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఒక 'ఏటీఎం'లా మారిందని దుయ్యబట్టారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500, తులం బంగారం, స్కూటీల హామీలను విస్మరించి, కేరళ పత్రికల్లో మాత్రం మహిళలను కోటీశ్వరులను చేశామని దొంగ ప్రచారం చేసుకుంటున్నారని హరీశ్ విమర్శించారు. ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ నెరవేర్చకపోగా, నోటిఫికేషన్ల కోసం అడిగే విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ వృద్ధులకు రూ. 4,000 పెన్షన్ ఇవ్వడానికి చేతులు రాని రేవంత్ రెడ్డికి... కేరళలో ఫుల్ పేజీ యాడ్స్ ఇవ్వడానికి కోట్లు ఎక్కడివని ప్రశ్నించారు. అబద్ధపు ప్రచారాల కోసం ఖర్చు చేసిన ప్రజాధనాన్ని కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీకి కొర్రీలు పెట్టారని, రైతుబంధు ఆపేశారని, వరికి రూ. 500 బోనస్ ఇవ్వకుండా రైతుల పొట్టగొట్టారని ఆరోపించారు.

### తెలంగాణలో ముందుగానే ముదిరిన ఎండలు..
## ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్‌లలోనూ 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గత రెండ్రోజులుగా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే రోజులకు సంబంధించి కీలక హెచ్చరికలు జారీ చేసింది. ఇవాళ రాష్ట్రంలోని 6 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు. ఈ వారంలో చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 1 నుంచి 1.5 డిగ్రీలు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు పొడి, వేడి గాలులు వీస్తుండటమే ఈ తీవ్రతకు ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడేవారు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున, వారు మరింత జాగ్రత్తగా చల్లని ప్రదేశాల్లో ఉండాలని సూచించారు.

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వాములు కావాలి. ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. 2023 లో మా దగ్గర అధికార యంత్రాంగం, అక్రమ సంపాదన లేదు.. చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోంది. పోరాటంలో కొంత మంది ప్రాణాలు కూడా పోయాయి. ఎలా అయితే సాధించుకోవాలన్న తపనతో కొందరు ప్రాణ త్యాగాలు చేశారు. ఎన్నో చిక్కుముడులు, కమిషన్లు,తర్జనభర్జనలు జరిగాయి. 20 ఏళ్ల నుంచి ఈ సమస్యను ప్రత్యక్షంగా నేను చూస్తూ వస్తున్నాను. మీరు కొట్లాడిన ప్రతి సందర్భంలో నా చేతనైనా సాయం చేస్తూ వచ్చాను. క్రిష్ణ మాదిగ, సతీష్ మాదిగ నా దగ్గరకు వచ్చినప్పుడు చేతనైన సాయం చేసి అండగా నిలిచాను. అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఆనాటి పాలకులు సంద్ర వెంకటవీరయ్య, సంపత్ కుమార్ తో పాటు నన్ను బయటకు గెంటివేశారు. నాకు మహాభారతంలో కర్ణుడు, బార్బరీకుడు అనే పాత్రలు ఇష్టం. కర్ణుడికి అవమానం జరిగినప్పుడు పోరాటం చేశారు.. మిత్రధర్మాన్ని నెరవేర్చాడు. నేను కూడా మిత్రధర్మాన్ని నిర్వర్తించాను.. మాదిగలకు నేను అండగా నిలబడ్డాను. నా శక్తి ఉన్నంతవరకూ మీకు సాయం చేస్తాను' అని సీఎం రేవంత్ తెలిపారు

## మొళగవల్లి కొట్టాల్లో గడ్డివాము దగ్ధం...

# అధికారుల స్పందన ఎక్కడ?

**- లక్ష రూపాయల పశువుల మేత బూడిద**

**- మూడు రోజులు గడిచినా సంఘటన స్థలానికి రాని రెవెన్యూ అధికారులు**

**- దళిత రైతు జయన్నకు న్యాయం చేయాలని డిమాండ్**







ఆలూరు, మార్చి 07 (స్ఫూర్తి పత్రిక): ఆలూరు మండలంలోని మొళగవల్లి కొట్టాల గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో రైతు నిల్వ చేసుకున్న గడ్డివాము పూర్తిగా దగ్ధమై నష్టపోయినా ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రమాదం జరిగి మూడు రోజులు గడిచినా బాధిత రైతును పరామర్శించడానికి ఒక్క రెవెన్యూ అధికారి కూడా వెళ్లలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన దళిత రైతు జయన్న తన పశువుల మేత కోసం గత ఏడాది రూ.50 వేల విలువైన వరిగడ్డిని, ఈ ఏడాది మరో రూ.50 వేల విలువైన వరిగడ్డితో పాటు సుమారు రూ.30 వేల విలువైన జొన్న సొప్పును కొనుగోలు చేసి నిల్వ ఉంచారు. అయితే గ్రామంలో ఉన్న చెత్త సేకరణ కేంద్రంలో పారిశుధ్య కార్మికులు వేసిన బూడిదలోని నిప్పురవ్వలు గాలికి ఎగిరి గడ్డివాముపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.మంటలు వేగంగా వ్యాపించడంతో సుమారు లక్ష రూపాయలకు పైగా విలువైన పశువుల మేత పూర్తిగా బూడిదైంది. గ్రామస్తులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించగా, తరువాత సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. దీంతో పక్కనే ఉన్న మరికొన్ని గడ్డివాములు ప్రమాదం నుంచి తప్పించుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు.అయితే ప్రమాదం జరిగి మూడు రోజులు గడిచినా సంబంధిత రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించకపోవడం గ్రామస్థుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది. బాధిత రైతు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినా ఇప్పటి వరకు నష్టం అంచనా వేసే చర్యలు ప్రారంభం కాలేదని వారు చెబుతున్నారు.ఈ ఘటన పై స్పందించిన వైఎస్సార్‌సీపీ సమాచార హక్కు చట్టం విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కొట్టాల రాజు మాట్లాడుతూ, ప్రమాదంలో సర్వం కోల్పోయిన రైతును ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి నష్టం అంచనా వేసి ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు.ఇకనైనా అధికారులు స్పందించి బాధిత రైతుకు న్యాయం చేయాలని, లేకపోతే ప్రజల తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## శీర్షిక: మంజుల అనే నేను

**అంశం: అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



గాయాల్ని గుండెల్లో దాచుకుని
గర్వంగా నవ్వడం నేర్చుకున్నాను!
పడిపోతూ కూడా నిలబడటం నేర్చుకున్నాను!
నిశ్శబ్దంగా కనిపించినా
నిర్ణయాల్లో గర్జించే శక్తిని నేను!
నేను మహిళను మాత్రమే కాదు
మార్పుకు మొదటి అడుగు నేను!
నన్ను ఆపాలని ప్రయత్నించిన చేతులు
ఇప్పుడు నా విజయానికి చప్పట్లు కొడుతున్నాయి!
నన్ను ఆపాలని వచ్చిన చీకట్లు
ఇప్పుడు నా వెలుగుకే దారి చూపించాయి!
కన్నీరు పొంగిన ప్రతి క్షణం
నా గుండెల్లో విప్లవం మేల్కొంటుంది!
నన్ను ఆపాలని వచ్చిన ప్రతి మాట
ఇప్పుడు నా విజయ గీతంగా మారుతోంది!
నేను వంటింటి పొగ కాదు
నిరాశలో ఉన్న మహిళా హృదయాలకు ఆశ నింపి
వెలుగుజ్యోతిని వెలిగించాను!
నన్ను అబల అని అన్న వారందరికీ
సహనాన్ని ఆయుధంగా మార్చుకొని
నాయకురాలిగా దారులు చూపించాను!
ఇల్లు నుంచి దేశం వరకు
ప్రతి రంగంలో వెలుగునిచ్చే
ప్రతి మగువకు నా హృదయపూర్వక వందనాలు తెలుపుతూ...
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

**శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**

## మాదకద్రవ్యాల నియంత్రణకు ‘ఆపరేషన్ వజ్రప్రహార్’

**- రాష్ట్రవ్యాప్తంగా మెగా కార్డన్ & సెర్చ్**

**- పత్తికొండ సబ్ డివిజన్‌లో విస్తృత తనిఖీలు**

**- డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసుల ప్రత్యేక చర్యలు**





పత్తికొండ, మార్చి 07 (స్ఫూర్తి పత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టే లక్ష్యంతో పోలీస్ శాఖ “ఆపరేషన్ వజ్రప్రహార్” పేరుతో రాష్ట్రవ్యాప్తంగా మెగా కార్డన్ ఆ సెర్చ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించింది.డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఈగల్ చీఫ్ ఏకే రవి కృష్ణ పర్యవేక్షణలో, కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో, డీఐజీ విక్రాంత్ పాటిల్ (ఇన్‌చార్జ్ కర్నూలు జిల్లా ఎస్పీ) ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక తనిఖీలు రాష్ట్రంలోని అన్ని పోలీస్ సబ్ డివిజన్లలో చేపట్టబడ్డాయి.మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం, యువతను డ్రగ్స్ ముప్పు నుంచి రక్షించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

### పత్తికొండ సబ్ డివిజన్‌లో తనిఖీలు

పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలో మెగా కార్డన్ ఆ సెర్చ్ ఆపరేషన్‌ను డీఎస్పీ బి. వెంకట రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసులు, ప్రత్యేక బృందాలు కలిసి గుర్తించిన హాట్‌స్పాట్ ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.మాదకద్రవ్యాల వినియోగం జరుగుతున్నట్లు అనుమానం ఉన్న ప్రాంతాలు, అద్దె ఇళ్లు, చిన్న లాడ్జీలు, ఖాళీ భవనాలు, బస్ స్టాండ్లు మరియు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో పోలీసులు సోదాలు నిర్వహించారు. అలాగే గతంలో నమోదైన గంజాయి మరియు నార్కోటిక్ కేసుల్లో ఉన్న ముద్దాయిలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి పరిశీలనలు చేపట్టారు.

### వాహనాలు, వ్యక్తులపై పరిశీలన

ఈ ఆపరేషన్‌లో భాగంగా మొత్తం 70 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా 200 మంది వ్యక్తులు, 200 వాహనాలను పోలీసులు పరిశీలించారు. సరైన పత్రాలు లేని 64 వాహనాలను గుర్తించి సీజ్ చేయడంతో పాటు ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు.అదేవిధంగా రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను అక్కడికక్కడే పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

### డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన

ఈ సందర్భంగా పోలీసులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### వజ్రప్రహార్ ప్రతిజ్ఞ

ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి “ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ” నిర్వహించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం కలిసి పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని పూర్తిగా అరికట్టే దిశగా “ఆపరేషన్ వజ్రప్రహార్” కింద ఇలాంటి ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిఐలు, ఎస్ఐలు, కానిస్టేబుల్, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



(స్ఫూర్తి పత్రిక): మార్చి 07 : క్రైమ్ నంద్యాల. : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం గొల్ల సింగవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు కోడిదల శంకర్ రెడ్డి గారి కుమార్తె వివాహ ముహూర్త కార్యక్రమానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే. కాటసాని రామిరెడ్డి. కాటసాని రామిరెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన కొడిదల శంకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి అంబటి రవికుమార్రెడ్డి చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి సింగారెడ్డి రాంభూపాల్ రెడ్డి తదితరులు

## పాఠశాలకు సాఫ్ట్ బాల్ గ్లౌ ల వితరణ



కడప జిల్లా సుండుపల్లి (స్ఫూర్తి పత్రిక): మార్చి 07 : స్టాఫ్ రిపోర్టర్ : సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అదే పాఠశాలకు క్రీడాపరికరాలు వితరణగా అందజేశారు. పాఠశాలలో విద్యను కొనసాగిస్తూ ప్రస్తుతం ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు రాస్తున్న నంద్యాల బేబి, కొడన వెంకటేశ్వర్లు క్రీడల్లో తమ ప్రతిభను చాటుతున్నారు. సాఫ్ట్ బాల్ క్రీడలో రెండేళ్లుగా ఉత్తమ ప్రతిభ కనబరచిన నంద్యాల బేబి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ క్రీడాలలో ఒక సారి,ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 17,అండర్ 19 విభాగాలలో రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. కొడన వెంకటేశ్వర్లు సాఫ్ట్ బాల్ అసోసియేషన్, ఎస్ జి ఎఫ్ ఐ ద్వారా రెండు సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు.దీంతో తమకు క్రీడల ద్వారా గుర్తింపు ఇచ్చిన పాఠశాలకు తమ వంతు సాయంగా ఆ ఇద్దరు విద్యార్థులు పది వేల రూపాయలు విలువ చేసే సాఫ్ట్ బాల్ గ్లౌ లను పాఠశాల ప్రధానోపాధ్యాయిలు షాకీరా బేగం , ఫిజికల్ డైరెక్టర్ రాధా రాణి, ఉపాధ్యాయులకు అందజేశారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

## బాలికల హాస్టల్ కాంప్లెక్స్ నందు రెడ్ క్రాస్ మహిళా దినోత్సవ వేడుకలు



కావలి:(స్ఫూర్తి పత్రిక):మార్చి 7:బాలికలు స్వీయ క్రమశిక్షణ మరియు విలువలను కలిగి చక్కగా చదివి తల్లి దండ్రులు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొని రావాలని కావలి డిప్యూటీ ఎంపీడీఓ చేవూరి శ్రీదేవి పేర్కొన్నారు.కావలి పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణంలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ కాంప్లెక్స్ నందు శనివారం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీదేవి ముఖ్య అతిధిగా పాల్గొని సందేశం ఇచ్చారు.విద్య, స్వీయక్రమ శిక్షణలు మాత్రమే మహిళా సాధికారతకు సాధనాలని ఆమె ఈ సందర్భంగా వివరించారు.మహిళా దినోత్సవం సందర్భంగా కావలి రెడ్ క్రాస్ పి4 పథకం క్రింద దత్తత తీసుకున్న హాస్టల్ ప్రాంగణంలో విద్యార్ధినులకు ఉపన్యాసం మరియు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కే.హరినారపరెడ్డి మాట్లాడుతూ, హాస్టల్ లో రెడ్ క్రాస్ చేపడుతున్న ట్యూషన్ సెంటర్ మరియు ఇతర సదుపాయాలను సదుపాయాలను చక్కగా వినియోగించుకొని పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థునులు మంచి మార్కులు తెచ్చుకోవాలని,మంచి మార్కులు సాధించిన వారికి భవిష్యత్ లో వారి చదువుకు తగిన సాయం అందించగలమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షురాలు వేమూరి గాయత్రి,గాయని ఉమాశర్మ,కౌసర్ ముఖ్య అతిధులుగా విచ్చేసి తమ సందేశాల్నిచ్చారు.అనంతరం మహిళలందరు కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.రెడ్ క్రాస్ హాస్టల్ కమిటీ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమశిల స్వర్ణలత, బోరెడ్డి రజని ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్లు డి.ప్రసూనా, టి.సునీత, ఓ.మంజుల మరియు ట్యూషన్ టీచర్లు శిరీష, లలిత,హిమబిందు,సంకీర్తన మొదలగువారు పాల్గొన్నారు.

## కోర్టు భవన సముదాయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కావలి:(స్ఫూర్తి పత్రిక): మార్చి 7:కావలి పట్టణంలోని కోర్టు భవన సముదాయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సివిల్ జడ్జి శ్రీమతి ఎ. గీతావాణి మాట్లాడుతూ మైనర్ వివాహాలు చట్టరీత్య నేరం అని, అలాగే మైనర్ వివాహాలు వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని, కుటుంబాలలో అవగాహనా లోపాలు సంభవిస్తాయని తెలిపారు.ప్రభుత్వం వారు నిర్ధేశించిన కనిష్ట వివాహ వయస్సు 18 సం.లు అని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమ శిక్షణతో చదివించుకోవాలని, వాళ్ళ నడవడికలను గమనిస్తూవుండాలని తెలిపారు. నేడు స్త్రీలు కూడా అన్నిరంగాలలో పురుషులతో పోటీ పడుతున్నారని అలాగే మహిళలకు వున్న చట్టాలను కూడా సీనియర్ సివిల్ జడ్జి ఈ సంధర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ. సుధాకర్ కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్ మరియు న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ యం. మాలకొండారెడ్డి,న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు జె. శ్రీదేవి,వి.జయలక్ష్మి,జ్యోతి, మంజుశ్రీ,మహిళా ఉద్యోగులు, కోర్టు సిబ్బంది,కక్షిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫారాలకు స్టాండ్లు వేశారు.. నీటిని మరిచారు



ఓబులవారిపల్లి (స్ఫూర్తి పత్రిక): మార్చి 07 : ప్రతినిధి రాజశేఖర్ : ఓబులవారిపల్లె మండల కేంద్రమైన ఓబులవారిపల్లి పంచాయతీలో విద్యుత్ కాంట్రాక్ట్ అధికారులు ట్రాన్స్ఫారాలకు స్టాండ్లు వేశారు వాటికి నీరు పోయకుండా గాలికి వదిలేశారు అని మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు ఆవేదనతో చెప్పుకో తగుచున్నారు కోట్లాది రూపాయలు కాంట్రాక్టు చేసి దండుకుంటున్నారే తప్ప ప్రజలకు ఉపయోగపడే విధంగా ట్రాన్స్ఫారాలకి వేసిన నిర్లక్ష్యంగా నీటిని పోయకుండా గాలికి వదిలేసారని ఇది చూస్తూ పలు గ్రామాల ప్రజలు ట్రాన్స్ఫారాలకు చుట్టుపక్కల ఉన్న ప్రజలు తామే నీటిని పోసుకోవాలనా అంటూ ఆవేదనతో చెప్పుకో దగుతున్నారు ఇటువంటి కాంట్రాక్ట్ అధికారుల పైన సమ్మద్యతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని ఆ ట్రాన్స్ఫారాలు గద్దలకు నీటిని పోసే విధంగా చూసి స్టాండ్లు గట్టిపడే విధంగా చూడాలని వారు చెప్పుకోదగుచున్నారు అలా కాకపోతే ఆ స్టాండ్ లో కొద్ది రోజులకే తిరగబడే అవకాశం ఉంటుందని వారు ఆవేదనతో చెప్పుకోదగుచున్నారు

## కార్పెంటర్లు వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలి






కావలి:(స్ఫూర్తి పత్రిక):మార్చి 7:కార్పెంటర్లు సమాజంలో వృత్తి నైపుణ్యతను పెంచుకొని ముందుకు సాగాలని ఆర్.వి.డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం కావలి పట్టణంలోని రామ్మూర్తిపేటలో ఉన్న ఆర్.వి.డి.ఎస్ కార్యాలయంలో ప్యాంటీస్ గ్రూప్ ఆఫ్ నాన్ ప్రాఫిట్ మరియు ఇబ్కోసంస్థల సహకారంతో నవజీవన్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో కార్పెంటర్స్ పనివారికి వృత్తి నైపుణ్యత పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం(7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు)ను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆర్ వి డి ఎస్ సంస్థ అధ్యక్షులు మద్దెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పెంటర్స్ పనివారు వారి వృత్తిలో నైపుణ్యతను పెంచుకొని ప్రభుత్వ పథకాలు వినియోగించుకొని ఆర్థికంగా ఎదిగి ముందుకు సాగాలని కోరారు.లోక్ ఆదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్పెంటర్ ప్రభుత్వాలు అయినా ఈ -శ్రమ కార్డు,ఇన్సూరెన్స్,ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు,ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన,చేతివృత్తుల పనివారికి ప్రభుత్వాలు మంజూరు చేయు వివిధ పథకాలను పొంది ముందుకు సాగాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రవికుమార్,స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ దివ్య,కార్పెంటర్స్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పి డి వెన్నెల

## మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం





రేపల్లె మార్చి 07 (స్ఫూర్తి పత్రిక) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్పిడి వెన్నెల పేర్కొన్నారు. రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సిడిపిఓ ఎం సుచిత్ర అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వెన్నెల మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పురుషుల కన్నా మహిళలు అన్ని రంగాలలో అగ్రస్థానంలో ఉంటున్నారని ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాలలో పురుషుల కన్నా ఎక్కువ శాతం స్త్రీలే వివిధ హోదాలలో పనిచేస్తున్నారని రాజకీయంగా విద్య వైద్య పరంగా మహిళలు అగ్రస్థానంలో ఉన్నారని అన్నారు. చట్టాలు పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని మహిళలకు సూచించారు. మన హక్కులు బాధ్యతలు తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా సమాజంలో అన్ని రంగాలలో రాణించాలని అత్యున్నతమైన భారత రాష్ట్రపతి పదవిలో మహిళ ఉండటం మనకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న సమాజ పరిస్థితులు నేడు సమాజంలో మహిళలకు ఉన్న గౌరవం గుర్తింపు ఆదరణ ఇంటా బయట గురించి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వెన్నెలను ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎం సుచిత్రను అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం నేతలు, సూపర్వైజర్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల మెంతా తుఫాను సమయంలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు, సూపర్వైజర్లు విధినిర్వహణలో అందించిన సేవలకు గుర్తింపుగా పదిమందికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలు, శాలువాలతో సీనియర్ సివిల్ జడ్జి సత్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గరికపాటి వెంకటగిరిధర్, యు శ్రీనివాసరావు, న్యాయవాదులు నాగాంజనేయులు, హరికుమార్, విజయ్ కుమారి, పారా లీగల్ వాలంటీర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు ఆర్ శ్రీనివాసరావు ఆలా మోషే అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా "మెగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ డే "







## మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా విస్తృత తనిఖీలు

## సరైన పత్రాలు లేని 76 వాహనాలు స్వాధీనం

## 35 లిక్కర్ బాటిల్స్ సీజ్

## ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు

## 1000 లీటర్ల నాటు సారా బెల్లం ఊట మరియు 300 లీటర్ల నాటుసారా ధ్వంసం

కర్నూల్ ప్రతినిధి మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపియస్ ఆదేశాల మేరకు ఈగల్ ఐజి ఆకే రవి కృష్ణ ఐపియస్ పర్యవేక్షణలో, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని పోలీసు సబ్ డివిజన్లలో శనివారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. అడిషనల్ ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది మొత్తం 240 మంది పాల్గొన్నారు. విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. వాహనాలను , అనుమానాస్పద వ్యక్తులను తనిఖీలు చేశారు. మొత్తం 870 మంది వ్యక్తులను మరియు 345 వాహనాలను తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 76 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 35 లిక్కర్ బాటిల్స్ ను సీజ్ చేశారు. ఒక బైండ్ ఓవర్ కేసు నమోదు చేశారు. 1000 లీటర్ల నాటు సారా బెల్లం ఊట ను , 300 లీటర్ల నాటుసారా ను ధ్వంసం చేశారు . పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక , చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ జూూ+జాజు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ సందర్భంగా పోలీసు అధికారులు పేర్కొన్నారు. మాదకద్రవ్యాల ను పూర్తిగా అరికట్టే దిశగా "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజల సహకారంతో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, పత్తికొండ డిఎస్పీ వెంకట్రామయ్య, ఎమ్మిగనూరు ఇంచార్జ్ డిఎస్పీ ఉపేంద్రబాబు , సిఐలు, ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం శ్రేయస్కరం

## ఎకరా పొలంలో 25 రకాల విత్తనాల సాగు





పామిడి మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) ప్రకృతి వ్యవసాయం ఎంతో శ్రేయస్కరమని సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్ పేర్కొన్నారు. మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో శని వారం రైతు వెంకటేష్ ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో ఎకరా పొలంలో 25 రకాల విత్తనాల సాగుకు శ్రీకారం చుట్టారు. ప్రధాన పంటలైన మొక్కజొన్న, వేరుశనగ, సజ్జ, ఆముదం, గోరుచిక్కుడుతో పాటు మరో 20 రకాల విత్తనాలను బీజామృతమ తో విత్తన శుద్ధి చేశారు. ఘన జీవామృతంతో వంటి ద్రావణాలు తయారు చేసుకొని ఉపయోగించాలని తెలిపారు భూమి సారాన్ని కాపాడటం నేలలోని సూక్ష్మజీవులను పెంచి భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది తక్కువ ఖర్చుతో వ్యవసాయం -- రైతుల ఖర్చు తగ్గుతుంది.పర్యావరణానికి అనుకూలం నేల నీరు, గాలి కాలుష్యం తగ్గుతుంది తెలిపారు అలాగే ఎద్దుల ద్వారా విత్తు వేశారు. ఈ కార్యక్రమంలో డీటీటీ అరుణ, ఎంటీ బ్యూల, ఎఫ్ఎంటీ నాగేంద్ర, శ్రీనివాసుల రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీ కొండాపురం రైల్వే గేట్ తాత్కాలికంగా మూసివేత



పామిడి మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) పట్టణంలోని పీ కొండాపురం రోడ్డులోని ఎస్సీ గేట్ నెంబర్ 145ను నాలుగు రోజుల పాటు తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ గేట్ నెంబర్ 145 కిలోమీటర్ 244/42-44లో రైల్వే ట్రాక్కు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ ఈ రైల్వే గేట్ను మూసివేస్తున్నట్లు వెల్లడిం చారు. ప్రయాణికులు, ప్రజలు గమనించాలని వారు కోరారు.

# చలివేంద్రం ప్రారంభం



పామిడి మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) పట్టణంలోని మెయిన్ బజార్లో బొడ్రాయి వద్ద కన్నెమూల విద్యా వినాయక ఫ్రెండ్స్ సర్కిల్, వస్త్ర వ్యాపారులు సంయుక్తంగా శనివారం కూల్ వాటర్ చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మినారాయణస్వామి ఆలయ ధర్మకర్త సాయిప్రకాష్ మాట్లాడుతూ... వేసవి ప్రారంభంలోనే ఎండలు మండిపోతున్నాయన్నారు. వస్త్ర వ్యాపారం కోసం ఎక్కడెక్కడి నుంచో ప్రజలు వస్తుంటారన్నారు. అలాగే బాటసారులు దాహార్దిని తీర్చేందుకు ఎంతో దోహదపడుతుంటుందని చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మారుతీ, నవీన్, గోల్డ్ స్మిత్ జిత్తు, అంజినాయక్, రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపల్లె రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



రేపల్లె మార్చి 07 (స్ఫూర్తి పత్రిక)రోటరీ క్లబ్ అఫ్ రేపల్లె రూరల్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ విద్యానిలయంలో మహిళలకు సన్మానవ కార్యక్రమాలు జిఎస్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాజరైన డాక్టర్ వసంతం వీరఘవయ్య , డాక్టర్ పావని ప్రియాంక పసంగిస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రేపల్లె రోటరీ సేవలను కొనియాడారు. రామకృష్ణ విద్యాలయ మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని క్లబ్ సభ్యులు నూతన వస్త్రములతో సత్కరించారు. డాక్టర్ పావని ప్రియ స్కూల్ విద్యార్థిని విద్యార్థుల కు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేసారు. డాక్టర్ పావని ప్రియను రోటరీ సభ్యులు దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డ్రిస్ట్రిక్ట్ సీనియర్ సిటిజెన్ వెల్ ఫేర్ రీజియన్ చైర్మన్ మాదల మోహన్లాల్ సక్సెనా, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆర్కే రామకృష్ణ, మల్లెల రామచంద్రరావు, వై బుచ్చి రావు, సాయేస్వరరావు, జి బాపారావు, ముక్కామల విట్టల్, సి ఎచ్ కిషోర్, కె పూర్ణచంద్రరావు వాలేశ్వర రావు, చెన్ను సాయిబాబు, కె నాగలీల, పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జామ్స్ కిట్ల ల పంపిణి



ఎమ్మిగనూరు ప్రతినిధి మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) : నేతాజీ సేవ సమితి సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ కిట్లను పంపిణి చేశారు.కోటేకల్ గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమంలో నేతాజీ సేవా సొసైటీ సభ్యులు పాల్గొనీ పదవ తరగతి ఎగ్జామ్స్ రాయబోతున్న 100 మంది విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ అందివ్వడం జరిగిందని . ఈ సందర్భంగా సొసైటీ ముఖ్య సభ్యులు విద్యారలను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అలాగే గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తారని ఆశిస్తూ వారిని ప్రోత్సహిస్తూ వారికి ఎగ్జామ్స్ కు కావలసిన కిట్లను అందించడం జరిగిందని సొసైటీ మెంబర్లు తెలిపారు.

# రేపల్లెలో మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన అనగాని శివప్రసాద్





రేపల్లె మార్చి 07 (స్ఫూర్తి పత్రిక) :రేపల్లె రింగ్ రోడ్ సెంటర్ లో బివి శేషగిరిరావు దుకాణం పై అంతస్తులో ఏర్పాటు చేసిన మినీ ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేపల్లె వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు సుగ్గుల సుదర్శనరావు, స్థానిక నాయకులు గుర్రం మురహరి రావు, పంతాని సాయికుమార్, రేపల్లె సురేష్, ఎరగల్ల ధర్మతేజ, దేవగిరి రవిశంకర్, షేక్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ ఉత్పత్తుల వినియోగానికి ప్రజలు ముందుకు రావాలి

## బిజెపి రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



పెద్ద దోర్నాల మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని, అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైందని అన్నారు.దేశంలో స్వదేశీ ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని,అలాగే స్థానిక పరిశ్రమలకు ప్రోత్సాహం లభించడమే కాకుండా,యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఏలూరి పేర్కొన్నారు.. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజలు స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఆ లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి ప్రతి భారతీయుడు తనవంతు బాధ్యతగా స్వదేశీ వస్తువులను వినియోగించాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం ద్వారా దేశం ఆర్థికంగా మరింత శక్తివంతంగా మారుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ం

# పసలూరు గ్రామంలో ఆర్డీఎస్ఎస్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





బుక్కరాయసముద్రం మార్చి 07 (స్ఫూర్తి పత్రిక) బుక్కరాయసముద్రం మండలంలోని పసలూరు గ్రామంలో జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పథకం పనులను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పరిశీలించారు. శనివారం పసలూరులో జిల్లా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు (పోల్స్ ) మరియు డిటిఆర్ లను ఏర్పాటు చేసే సమయంలో ఏపీఎస్పీడిసిఎల్ అధికారులకు సహకరించాలని గ్రామస్థులకు సూచించారు. అదేవిధంగా పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా వినియోగదారులకు కలిగే ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించారు. శిర్డీసాయి ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్య తేదీకి అనుగుణంగా మిగిలిన పనులను పూర్తి చేయడానికి అదనంగా కనీసం 90 బృందాలను (బాచెస్ ) ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శేషాద్రి శేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.వి.రమేష్ మరియు శ్రీకాంత్ రెడ్డి, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో అంగన్ వాడి కేంద్రంను, ప్రైమరీ స్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలో వయసుకు తగ్గ ఎత్తు, బరువు పిల్లలు ఉన్నారా లేదా అని పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నారా అంటూ ఆరా తీశారు. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మంచి భోదన అందజేయాలన్నారు.

# బాలిక చదువు దేశానికి వెలుగు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ






పెద్దవడుగూరు మార్చి 7 (స్ఫూర్తి పత్రిక) బాల్య వివాహాలు నిర్మూలిద్దాం బాలిక చదువులు ప్రోత్సహిద్దాం తల్లిదండ్రులు వారిని ఎంతో ఉన్నత చదువులు చదివించేలా చూడాలని తాడిపత్రి ఐసీడీఎస్ సిడిపిఓ సాజిదాబేగం ఆదేశాల మేరకు శనివారం కిష్టిపాడులో సైకిల్ ర్యాలీ అవగాహన కార్యక్రమం చేపట్టారు.మిషన్ శక్తి 20రోజుల భాగంగా మండలంలోని క్రిష్టిపాడులో శనివారం బాల్యవివాహాలు, బాలికల చదువు, హక్కులపై అవగాహనతోపాటు ర్యాలీప్రదర్శన చిన్నారులచే ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి చేపట్టారు. ఈసందర్భంగా సూపర్వైజరు వెంకటలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలికలను బాగా చదివించి ఉన్నతంగా ఎదిగేలా చేయాలన్నారు. బాలికల చదువే వారిభవితకు ఎంతో కీలకమని బాల్యవివాహాలను చేయకుండా నిరోధించేలా చేయాలన్నారు. బాలికల చదువు దేశానికి వెలుగుని, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేద్దాం బాల్య వివాహాలను అధికడుదాం అని పలు నినాదాలతో అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలో ర్యాలీప్రదర్శన చేపట్టి అంగన్వాడి కార్యకర్త, ఆయాలకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలు త్రివేణితో వైద్యపరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమం సూపర్వైజర్ వెంకటలక్ష్మి, కార్యకర్తలు నాగరాణి రమ, ఉమా, ఆయాలు ,కిసోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool |
Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com